


ఈకాలం
THE HONEST TELUGU DAILY




శుక్రవారం 20-02-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :112 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

- మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



2లో

## నెవిటేర్ ఎఫెక్ట్.. విమాన సర్వీసులకు అంతరాయం



2లో

దిల్లీ, ముంబయి సహా దేశవ్యాప్తంగా ఉన్న పలు ఎయిర్‌పోర్టుల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దాంతో వందలమంది ప్రయాణికులు ఇబ్బందికి గురయ్యారు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

## మంత్రి శ్రీధర్‌బాబు



దిల్లీ: కృత్రిమ మేధ ఆవిష్కరణలకు తెలంగాణ వేదికగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. దిల్లీలో నిర్వహిస్తున్న ఏఐ సమిట్‌లో మంత్రి పాల్గొన్నారు. అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. " అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి పీపీపీని ప్రోత్సహిస్తున్నాం. మా ప్రభుత్వ స్థిరమైన విధానాల వల్ల ఏఐ పరిశోధనలకు రాష్ట్రం వేదికగా మారింది. ప్రజాసేవల్లోనూ ఏఐ ద్వారా వేగంగా సమస్యలు పరిష్కరిస్తున్నాం" అని శ్రీధర్‌బాబు అన్నారు.



## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

2లో..

## వైకాపా సభ్యులు క్షమాపణ కోరి లెంపలేసుకోవాలి: అచ్చెన్నాయుడు



2లో

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం:

## బండి సంజయ్



## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ



- ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు
- ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు.

2లో..

## హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

- పదేపదే అబద్ధాలు చెప్పడం జగన్‌కు అలవాటు
- జగన్‌కున్న రోగాన్ని గూగుల్ కూడా చెప్పలేకపోతోంది
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత విమర్శలు




**అమరావతి,ఫిబ్రవరి19**

హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు.

2లో..

## గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 జ్యూరీలో కీలక మార్పు

హైదరాబాద్: గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 జ్యూరీ కమిటీలో కీలక మార్పు చోటు చేసుకుంది. స్పెషల్ అవార్డ్స్ జ్యూరీ ఛైర్మన్‌గా తమ్మారెడ్డి భరద్వాజ నియమితులయ్యారు. దర్శకుడు రాఘవేంద్రరావు స్థానంలో ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉత్తర్వులు జారీ చేసింది.



# సంపాదకీయం

## రెక్కలు విరిగిన విద్యార్థి విప్లవాలు

నిన్న బంగ్లాదేశ్‌లో, మొన్న మయన్మార్‌లో ముగిసిన, మరో పక్షం రోజుల్లో నేపాల్‌లో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలు దక్షిణాసియా రాజకీయ మనఃస్థితిని నిర్దేశిస్తున్నాయి. ఈ మూడు పార్లమెంటరీ ఎన్నికలు కేవలం ప్రజాస్వామిక పరివర్తనలు మాత్రమే కాదు, అవి విద్యార్థుల తిరుగుబాటుతో సుదీర్ఘంగా కొనసాగిన రాజకీయ అల్లకల్లోల పరిస్థితుల నుంచి పర్యవసించిన చరిత్రాత్మక సంఘటనలు.

బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ ఛాత్ర శిబిర్, జాతీయోబాదీ ఛాత్రదళ్ నాయకత్వంలో యువజనులు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన తిరుగుబాటులో యువనేతలు నహీద్ ఇస్లాం, సర్జిస్ ఆలం కీలకపాత్ర వహించారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వాన్ని శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా ప్రతిఘటించడంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు అగ్రగాములుగా నిలబడ్డారు. ప్రజాస్వామ్య అనుకూల శక్తులు అయిన నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీతోను, నేషనల్ యూనిటీ గవర్నమెంట్ లోని ప్రజాస్వామ్యవాదులతోను విద్యార్థులు కలసికట్టుగా, 2021లో కుట్రతో అధికారాన్ని కైవసం చేసుకున్న సైనికాధికారులను తీవ్రంగా వ్యతిరేకించారు.

నేపాల్‌లో ఉవ్వెత్తున ఎగసిన జెన్--జీ యువజనుల నిరసనలు ప్రభుత్వ వ్యవస్థలోను, సమాజంలోను పెచ్చరిల్లిపోయిన అవినీతిని ప్రతిఘటించి, నిర్మూలించడమే లక్ష్యంగా జరిగాయి. 2008 అనంతరం నేపాల్ రాజకీయాలలో చరిత్ర తిరస్కృతికి గురైన రాజరిక కాలం నాటి కులీన వర్గాలే మళ్లీ పెత్తందారులు కావడాన్ని జెన్--జీ తరం సహించలేకపోయింది. నేపాల్ చరిత్రాత్మక ఉద్యమాల (1990 జన్ ఆందోళన్, 2006 పీపుల్స్ మూవ్‌మెంట్ మొదలైనవి) వలే కాకుండా జెన్--జీ యువజనుల సమీకరణ చాలా నిష్పాక్షికంగా జరిగింది. సామాజిక మాధ్యమాల ద్వారా అపూర్వరీతిలో జెన్--జీ నిరసనకారుల మధ్య సమన్వయం సాధ్యమయింది. రాబోయే ఎన్నికలలో సంప్రదాయ రాజకీయవర్గాలను వ్యతిరేకిస్తున్న శక్తులను పటిష్ఠపరచడంలో యువ ఉద్యమకారులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా 2022లో ఖాట్మండ్ మేయర్ పదవికి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి బాలెన్ షాకు పూర్తి మద్దతునిస్తున్నారు. సంప్రదాయేతర రాజకీయ శక్తుల వైపు జెన్--జీ మొగ్గు చూపుతోందనడానికి ఇది స్పష్టమైన తార్కాణం. అయితే నేపాల్‌లో జెన్--జీ నిరసనకారులు దేశవ్యాప్త యువజన పార్టీగా సంఘటితం కాలేదు.

ఈ మూడు దేశాల-- బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్-- లోను యువజనుల నిరసనలు, ఉద్యమాల తరువాతనే ఎన్నికలు జరగడం గమనార్హం. రాజకీయ మార్పులను సాధించడంలో విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతను అది ధ్రువీకరిస్తోంది. ఈ విద్యార్థి ఉద్యమాలు ప్రభుత్వాలను కూల్చివేయడంలో విజయవంతమవుతున్నాయి, సందేహం లేదు. కొత్త పాలకులను ఎన్నుకునేందుకు ఎన్నికల నిర్వహణను అనివార్యం చేయగలుగుతున్నాయి. తీరా ఎన్నికల అనంతరం అధికార వ్యవస్థలను కైవసం చేసుకుంటున్నది మాత్రం సువ్యవస్థిత పార్టీలు, సంప్రదాయ రాజకీయ శక్తులే కావడం విస్మరించలేని వాస్తవం.

విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతకు, వాటి రాజకీయ లక్ష్యాల సాధనకు మధ్య ఉన్న అంతరానికి నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ) ఒక తాజా ఉదాహరణ. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు నుంచి ప్రభవించిన ఈ పార్టీ కన్వీనర్ నహీద్ ఇస్లాం ఇటీవలి పార్లమెంటరీ ఎన్నికలలో ఢాకా నుంచి విజయం సాధించారు. ఢాకాతో పాటు కేవలం అయిదు స్థానాలలో మాత్రమే ఎన్‌సీపీ విజయం సాధించింది. ఈ యువ విప్లవకారులు ఒక సంఘటిత రాజకీయశక్తిగా ఎందుకు ప్రభవించలేకపోయారు? హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి పోరాటం ఒక తరం మార్పుకు ఆరంభంగా కనిపించింది. అయితే అది ఆరంభంగానే మిగిలిపోయింది. ఎన్నికల పోరాటంలో సంపూర్ణ విజయంగా పర్యవసించలేదు.. బంగ్లా విద్యార్థుల పోరాటం సువ్యవస్థిత పాలక వర్గాలను కదిలించి వేసింది. అయితే వారిని పూర్తిగా రంగం నుంచి తొలగించలేకపోయింది. తారీఖ్ రెహ్మాన్ నాయకత్వంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మళ్లీ ఢాకాలో అధికారానికి వచ్చింది. బంగ్లా సంప్రదాయ పాలక పార్టీలలో అది ఒకటి. మౌలికంగా ప్రగతిశీల కొత్త శక్తులేవీ అధికారానికి రాలేదు. ఇటీవలే ముగిసిన మయన్మార్ ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే చోటుచేసుకున్నాయి. సైన్యం

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

## అప్పుల లెక్కలోనూ బాబు అసత్యాల ప్రచారం

మొదటిపేజీ తరువాయి

**నాహయాంలో రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లు**

**రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పడు ప్రచారం**

**వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు**



అప్పుల లెక్కల్లో కూడా చంద్రబాబు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. 2014 కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లని.. బాబు దిగిపోయే నాటికి రూ.3లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు చేశారని మాజీ సీఎం జగన్ అన్నారు. తాము దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లని.. కానీ.. రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా అని ప్రశ్నించారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పెన్షన్ అని మరొక హామీ ఇచ్చారని.. రాష్ట్రంలో 50 నుంచి 59
ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారన్నారు.. ఈ మూడు బ్జడెట్లలో మూడు ప్రధాన హామీలకు అతీగతీ లేదన్నారు.. సూపర్ ఎ÷-లాప్ అయిన సినిమా చూపించి సూపర్ హిట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు.. ప్రతీ నెల పబ్లిక్ మీటింగ్ పెట్టి ప్రతీ మీటింగ్‌కి 25 వేల పెన్షన్లు కట్ చేస్తున్నారు.. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పెన్షన్లు 66,34,372.. ఈనెల చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు 60, 96,108.. ఐదు లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు.. ఈనెల ఇచ్చిన మొత్తం 2,632 కోట్లు.. ఏడాదికి కావాల్సింది 31,584 కోట్లు.. ఈ ఏడాది బ్జడెట్ పెన్షన్ కోసం చేస్తున్న ఖర్చు 27, 719 కోట్లు.. ఈ డబ్బు మొత్తం 53, 50, 115 పెన్షన్లకు మాత్రమే సరిపోతుంది.. మరి మిగతావాళ్ళవి ఏం చేస్తారు.. దాదాపు ఏడు లక్షల పెన్షన్లకు కేటాయింపులు ఎలా చేస్తారు.. తల్లికి వందనం పేరిట మరో మోసం.. రాష్ట్రంలో జఱఎ÷ూఇ డేటా ప్రకారం మా హయాంలో బడికి పోయే పిల్లలు 87, 41,885 పిల్లలు.. ఒక్కొక్కరికీ 15 వేల చొప్పున ఇస్తే 13, 112 కోట్లు ఖర్చు అవుతుంది.. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం 8,456 కోట్లు.. దాదాపు 20 లక్షల మంది పిల్లలకు ఎగగొట్టారు.. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు అయినా వెళ్లవచ్చు అని చెప్పారు.. ఏపీఎస్‌ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉంటే 5 సర్వీసులకు పరిమితం చేశారు.. ఉచిత గ్యాస్ అని మరో మోసం.. రాష్ట్రంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ 1.59 కోట్లు.. ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు.. ఏడాదికి మొత్తం నాలుగు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్జడెట్‌లో కేటాయించింది 2600 కోట్లు.. గ్యాస్‌లో కూడా బాకీ పెట్టారు.. వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ అన్నారు.. మా హయాంలో చెప్పిన దాని కన్నా పెంచి ఇచ్చాం.. కేంద్రం ఇచ్చేది కాకుండా మేము 20 వేలు ఇస్తామని చెప్పారు.. 10,717 కోట్లు ఏడాదికి రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి ఇవ్వాలి.. మొత్తం రెండేళ్లకు ఒక్కొక్కరికీ 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 వేలు ఇచ్చారు.. చాలా మందికి పథకం ఎగరగొట్టారు.. వ్యవసాయ మంత్రి 6300 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెప్తున్నారు.. 21 వేలు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు ఇచ్చారు.. వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా కౌలు రైతుకు సున్నా.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 17 సార్లు విపత్తులు సంభవించాయి.. చంద్రబాబు పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకం అందుబాటులో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. వైసీపీ హయంలో క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం వల్ల 54.55 లక్షల మంది రైతులకు జరిగిన మేలు 7802 కోట్లు.. గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. ఏ పంటకు ధర లేకపోయినా ప్రభుత్వం చేసింది శూన్యం.. మా హయంలో 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి తెచ్చాం.. ప్రతీ పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాం..'అని మాజీ సీఎం జగన్ అన్నారు.

## హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

మొదటిపేజీ తరువాయి

జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ' హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్దాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం అన్నారు. కల్తీపై చర్చకు సిద్ధమని జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు. లడ్డూ కల్తీపై మాట్లాడలేకే సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెచ్చాడు. కల్తీ లడ్డూ పైనా.. హెరిటేజ్ నిరాధార ఆరోపణలపైనా అసెంబ్లీలో చర్చించటానికి మేం సిద్ధం. వైసీపీ తాలూకు ఛైర్మన్ కౌన్సిల్‌లో ఉండి, చర్చకు అవకాశం ఇవ్వట్లేదని జగన్ అనటం హాస్యాస్పదం. వ్యూవర్‌షిప్ అటెన్షన్ కోసం జగన్ మాట్లాడతారే తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలు ఉండవు. చెప్పేది వాస్తవం కాదు' అని అన్నారు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేల్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేధ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ంఎ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది. కృత్రమ మేధ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

మొదటిపేజీ తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## వైకాపా సభ్యులు క్షమాపణ కోరి లెంపలేసుకోవాలి: అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: శాసన మండలిలో వైకాపా సభ్యులు క్షమాపణలు చెప్పాకే కల్తీ లడ్డూ వ్యవహారంపై తాము చర్చిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆ పార్టీ ఎమ్మెల్సీలు క్షమాపణలు కోరి లెంపలేసుకుంటేనే వారికి తిరుమల పేరెత్తే అర్హత ఉంటుందన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

లడ్డూలో కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి అంగీకరించారని..వారిద్దరితో పాటు సిట్, వివిధ ల్యాబ్స్ కూడా కల్తీని ధ్రువీకరించాయని అచ్చెన్నాయుడు అన్నారు. గత 3 రోజులుగా మండలిలో వైకాపా వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీలు సభలో అనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ చీజ్ కొనుగోలు చేస్తే.. దానితో తిరుమల లడ్డూకు సంబంధం ఏంటని అచ్చెన్నాయుడు నిలదీశారు. చీజ్ ప్యాకెట్, నెయ్యి ప్యాకెట్‌కూ తేడా తెలియని స్థితిలో వైకాపా ఉందని ఉందని ఎద్దేవా చేశారు. కల్తీ బురదలో కూరుకుపోయి ఎలా బయటకు రావాలో తెలియని దుస్థితిలో ఆ పార్టీ ఉందన్నారు.

సీఎం చంద్రబాబు వేంకటేశ్వర స్వామి భక్తుడనే విషయం అందరికీ తెలుసని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అలిపిరి ఘటనలో ఆయన ప్రాణాలు నిలబెట్టింది వేంకటేశ్వర స్వామేననే నమ్మకం చంద్రబాబుదని చెప్పారు. అలాంటి స్వామికి అపకీర్తి తెచ్చే పనిని ఆయన ఎప్పుడూ చేయరన్నారు. జగన్ మానస పుత్రిక అమూల్ కూడా ఇందాపూర్ నుంచి కొన్ని కొనుగోళ్లు చేసిందన్నారు. హెరిటేజ్‌తో ఇందాపూర్ డైరెక్టర్లకు ఎక్కడైనా సంబంధం ఉందా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. అలాంటి ఆధారం ఒక్కటైనా వైకాపా చూపించగలదా అని సవాల్ విసిరారు.

## హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి వైకాపా పరువు పోగొట్టుకుంది: బీఆర్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: కల్తీ నెయ్యి కేసులో పీకల్లోతు కూరుకుపోయిన వైకాపా నేతలు.. హెరిటేజ్‌పై ఆరోపణలు చేయడం దుర్మార్గమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ఎప్పుడూ తితిదేకు నెయ్యి సరఫరా చేయలేదని.. ఇది నిప్పులాంటి నిజమని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."ప్రత్యక్షంగా, పరోక్షంగా నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్ర లేదు. అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమవుతుందనుకోవడం మీ భ్రమ. మండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న బొత్స సత్యనారాయణ అన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పి పరువు పోగొట్టుకున్నారు. జగన్ చెప్పినట్లు ఆడకుండా మాట్లాడే ముందు విజ్ఞతతో వ్యవహరించండి. నెయ్యి ధరలపైనా వైకాపా నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఓపెన్ టెండర్లలో పారదర్శకంగా వీటిని నిర్ణయించాం. మా పాలకవర్గం రాగానే మొదటగా మేం స్వామి వారి అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీపడకూదని నిర్ణయించుకున్నాం. తక్కువ ధరలకు సరకులు కొని స్వామి వారికి నాణ్యత లేని నైవేద్యాలు, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడమేంటి?ఈ విషయంలో మేం రాజీపడే ప్రసక్తే లేదు. నెయ్యి ఒక్కటే కాదు అన్ని రకాల పదార్థాల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పెంచాం. స్వామివారికి సమర్పించే వాటిలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసుకోం. ఇదంతా ఆయన సొమ్మే. దేవదేవుని సొమ్మును నైవేద్యాలకు, అన్న ప్రసాదాలకు వాడే అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదు" అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## నెవిటేర్ ఎఫెక్ట్.. విమాన సర్వీసులకు అంతరాయం

మొదటిపేజీ తరువాయి

నెవిటేర్ వ్యవస్థలో 45 నిమిషాల పాటు సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం ఉదయం 6.45 గంటల సమయంలో ఈ సాంకేతిక సమస్య తలెత్తింది. బుకింగ్, చెక్‌ఇన్ కోసం ఎయిర్‌లైన్ సంస్థలు ఉపయోగించే నెవిటేర్ వ్యవస్థలో ఈ సమస్యను గుర్తించారు. గంటలోపే దానిని పరిష్కరించారు. అయితే ఈ సమయంలో సిబ్బంది బుకింగ్, చెక్‌ఇన్‌లను మాన్యువల్‌గా నిర్వహించాల్సి వచ్చింది. దాంతో రద్దీ భారీగా పెరిగింది. ముంబయిలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. దాంతో ఇండిగో, ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులపై ప్రభావం పడింది.



రిజర్వేషన్లు, చెక్‌ఇన్, బోర్డింగ్ కోసం కీలకమైన ఎయిర్‌లైన్ టెక్నాలజీని నెవిటేర్ అందిస్తోంది. అది విఫలమైతే.. ప్యాసింజర్ వివరాలను ప్రాసెస్ చేయడంలో అంతరాయం ఏర్పడుతుంది. ఇది రద్దీకి దారితీస్తుంది. కాగా.. గత నవంబర్‌లో ఢిల్లీలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా 800కు పైగా విమానాలు ఆలస్యమైన సంగతి తెలిసిందే. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీ విమానాశ్రయం రోజుకు 1500 విమాన సర్వీసుల్ని నిర్వహిస్తోంది. ముంబయి విమానాశ్రయం నిర్వహించే సర్వీసుల సంఖ్య 1000.

# ప్రజాస్వామ్యం ఖూనీ!





- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- అతిగా వ్యవహరించే పోలీసులను వదిలిపెట్టం
- మాజీ మంత్రి హరీష్ రావు
- బాల్క సుమన్ తో జైల్లో ములాఖత్

**ఈకాలం, ఆదిలాబాద్**

రాష్ట్రంలో పట్టపగలే ప్రజాస్వామాన్ని ఖూనీ చేశారని, ప్రజలు ఇచ్చిన తీర్పును కాదని అప్రజాస్వామికంగా వ్యవహారిస్తున్నారని.. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ నాయకులతో శుక్రవారం ఆయన ములాఖత్ అయ్యారు.అనంతరం మీడియాతో హరీష్ రావు మాట్లాడారు.. మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లిలో పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేసిందన్నారు.మహిళల పట్ల కాంగ్రెస్ నేతలు అసభ్యకరంగా ప్రవర్తించడం సరికాదని,మంత్రి వివేక్ సైతం పట్టించుకోలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మద్యం మత్తులో బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్లను అగౌరవపరిచారని.. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇంత జరిగినా ఎన్నికల కమిషన్ చోద్యం చూస్తోందా అని ప్రశ్నించారు.పోలీసులు సైతం కాంగ్రెస్ నాయకులకు చుట్టంలా వ్యవహరిస్తున్నారన్నారని మండిపడ్డారు. క్యాతన్ పల్లి లో మెజార్టీ లేకపోయినా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. బాల్క సుమన్ ను సమీపంలో ఉన్న జైల్లో పెట్టకుండా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న జైల్లో వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం ఖూనీ చేస్తుంటే రాహుల్ గాంధీకి పట్టదా అన్నారు. ప్రజా తీర్పును కాలరాయడం సరికాదన్నారు. అదేవిధంగా పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చుట్టంలా వ్యవహరిస్తున్నారని చట్టం ఎవరికి చుట్టం కాదని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని.. పోలీసులు తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల రక్షణ కోసం కవాతు నిర్వహించాల్సిన పోలీసులు బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసేందుకు నిర్వహిస్తున్నరన్నారు. బీజేపీ నాయకులు పోలీసులను బూతులు తిట్టినా అరెస్టులు ఉండవు కానీ బీఆర్ఎస్ నాయకులపైనే అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మంత్రి వివేక్ శిరసావహించాల్సింది పోయి ప్రజా తీర్పును కాలరాయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

**రాహుల్ గాంధీ ఎం చేస్తున్నారు..?**

రాహుల్ గాంధీ ఢిల్లీలో తెలంగాణ కేబినెట్ రివ్యూ చేస్తున్నారని.. దేశంలో ఎక్కడికి వెళ్లినా రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే ఆయన తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖునీ చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎం చెబుతారని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడం అంతే ఇదేనా..? అని మండిపడ్డారు. రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఎందుకు మాట్లాడటం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని క్యాతన్ పల్లితో పాటు ఇబ్రహీంపట్నం, అమన్ గల్ ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహారిస్తుందని ఈ పరిణామాలపై గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. తప్పు చేసిన అధికారులు, ఎన్నికల కమిషన్ మీద చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసులు పోస్టింగ్ ల కోసం నాయకుల చెప్పు చేతుల్లో పని చేయకూడదని.. కాలం మారుతుందని బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే చట్టాన్ని అతిక్రమించిన పోలీసులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇందులో మాజీ మంత్రి జోగురామన్న,ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్,కోవ లక్ష్మీ,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావ్, జీవన్ రెడ్డి,నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండులో పందుల వీరవిహారం....

## భయాందోళనలో ప్రయాణికులు

- అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో పరిశుభ్రత లోపం ఉందని స్థానికులు చెబుతున్నారు. అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రయాణికులను మరియు చుట్టుపక్కల కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పందుల సంచారం వల్ల అపరిశుభ్రత పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు కౌన్సిలర్ల ద్వారా వినతి పత్రాలు అందించినా కూడా ఎలాంటి ఫలితం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి జనసంచారం ఉన్న ప్రాంతంలో పందులు సంచరించకుండా నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు, కాలనీవాసులు, ఆర్టీసీ ప్రయాణికులు, తదితరులు డిమాండ్ చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుమ్మరికుంట్లలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. యాకయ్య మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించడం జరిగింది. దీనిలో మొదటి బహుమతిని సనా జోహ్రా, రెండవ బహుమతి అశ్విత, మూడవ బహుమతి చిల్ల సహస్ర పొందడం జరిగింది. ఈ బహుమతులను దాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య కుమార్తె మంగళపల్లి నిఖిత అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా లాస్య శ్రీ, డిఈఓ గా హర్షవర్ధన్, ఎంఈఓ గా సాత్విక్, హెడ్మాస్టర్ గా తనుశ్రీ వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, కృష్ణ, రోజాకుమారి, శ్రావణి పాల్గొనడం జరిగింది.

# వేగం పెరగాలి!

- ఎయిర్ పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ పనుల్లో..
- ఆర్అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్
- ఆదిలాబాద్ ప్రాజెక్టులపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష
- హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ









**ఈకాలం, ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో గురువారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి, తదుపరి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. పార్లమెంట్ సభ్యుడు జి. నగేష్, శాసనసభ్యుడు పాయల్ శంకర్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ రెండు ప్రాజెక్టులు జిల్లా అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఉన్నతాధికారులు శ్రీనివాసరాజ్, భరత్ రెడ్డి ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక అంశాలు, పరిపాలనా అనుమతుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. భూసేకరణ పారదర్శకంగా, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పూర్తి చేయాలని సూచించారు. రెవెన్యూ, పరిశ్రమలు, విమానయాన శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ కార్యరూపం దాల్చితే ఉత్తర తెలంగాణలో పారిశ్రామిక విప్లవానికి నాంది పడుతుందని, రవాణా వ్యవస్థ మెరుగుపడితే అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముందని వికాస్ రాజ్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో భూసేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

- పట్టణాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపించిన ప్రజలు



జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని నమ్మి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కట్టబెట్టిన జహీరాబాద్ పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి గార్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని,అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు పార్లమెంట్ ఇంచార్జిగా మంత్రివర్యులు అజారుద్దీన్, కో-ఆర్డినేటర్‌గా ఎవీ=జు×ూ చైర్మన్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి,పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోగలిగామని వివరించారు.ఈ అద్భుత విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్,సిడిసి చైర్మన్,ఆత్మకమిటి చైర్మన్ గార్లకి మరియు పట్టణడమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు జహీరాబాద్ పట్టణ ప్రజల తరపున,పార్టీ కార్యకర్తల తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ, సమగ్ర అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ విశ్వసనీయమైన పాలనను అందిస్తామని, జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు హామీ ఇచ్చారు.

## సాఫ్ట్ బాల్ క్రీడాకారుడు బుస్స రాజును అభినందించి ఆర్థిక సహాయం ఇనగల వెంకట్రాంరెడ్డి

పరకాల నియోజకవర్గం నడికుడ మండలం కాంటాత్మకూర్ గ్రామానికి చెందిన సాఫ్ట్ బాల్ క్రీడాకారుడు బుస్స రాజు సాధించిన విజయం పట్ల హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అభినందించి,ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 7500/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు,గోవాలో ఫిబ్రవరి 25, 2026న జరగనున్న 22వ సీనియర్ సౌత్ జోన్ నేషనల్ మెన్ టీమ్ సాఫ్ట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు తరపున కాంటాత్మకూర్ గ్రామానికి చెందిన బుస్స రాజు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా రాజు,ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారుడైన రాజును ప్రోత్సహించేందుకు,తన స్వంత



ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వెంకట్రామ్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన గ్రామీణ యువతకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.బుస్స రాజు గతంలోనూ తన ప్రతిభను చాటుకున్నారు.కాకతీయ యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ హర్యానా, మహారాష్ట్ర, కేరళ, పంజాబ్ వంటి రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవుల్లో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని తన క్రీడా పటిమను ప్రదర్శించారు.

# ఎండ తీవ్రత పై వైద్య సిబ్బందికి అవగాహన



ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ టి.కవిత స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె మంగవారం మండలంలో ఆయా గ్రామాల్లో ఈజీఎస్ పనికి వెళ్ళి వస్తున ఉపాధిహామీ కూలీలకు వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయి సిబ్బందికి వివరించి అవగాహన కల్పించారు. బయట ఉష్ణోగ్రతలు కారణంగా శరీరం ఎక్కువ నీరు, లవణాలను కోల్పోతుందని, వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని, నీరు, నిమ్మరసం, మజ్జిగ, ఒఆర్ఎస్, కొబ్బరినీళ్లు, ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న ద్రావణాలు తాగుతూ ఉండాలన్నారు. పనుల నిమిత్తం ఉదయం ఇంటి దగ్గర బయల్దేరే ముందు తప్పని సరిగా ద్రవరూపంలో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, తాగు నీరు వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది వద్ద గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఒఆర్ఎస్ ప్యాకెట్‌ను నీటిలో కలిపే విధానాన్ని అక్కడ వైద్య సిబ్బందిచే చేసి చూపించి, అక్కడ ప్రజలకు ఒఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ వడదెబ్బకు గురయ్యే సమయంలో తలనొప్పి, తలతిరగడం, వికారం, జ్వరం, స్పృహ కోల్పోవడం, అపస్మారక స్థితి మొదలగు లక్షణాలు ఉంటాయని వివరిస్తూ, ప్రాథమికంగా వెంటనే చేపట్టాల్సిన చర్యలను ఒక డెమో రూపంలో చేయించి, ప్రదర్శించి అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఇంకా అపస్మారక స్థితిలో ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి, ఆసుపత్రికి తరలించాలన్నారు. గ్రామాల్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పరిశీలన చేశారు. పిల్లలకు తరచుగా నీరు తాగించాలని ఎవరికైనా జ్వరం అనిపిస్తే వెంటనే తెలియజేయాలన్నారు.డ్రైడే కార్యక్రమంగ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు గుర్తించడంపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. జ్వర లక్షణాలున్న వారు ఎవరైనా ఉన్నారా అని తెలుసుకున్నారు. జ్వర నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, కవిత, వినోద్, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములును సన్మానించిన అంగన్వాడీ సిబ్బంది



ఈరోజు 17వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అనుము స్వరూప రాములు ని మర్యాదపూర్వకంగా కలిసి అంగన్వాడి టీచర్లు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగు రాజేశం గారు (బీసీ సెల్ నాయకులు) కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే స్వరూప రాములు గారు విజయాన్ని సాధించి డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ ఆప్యాయతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, అంగన్వాడి సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్వరూప రాములు తెలిపారు.

# ఆత్మకూరు లో సోలార్ పానెల్స్ ను పరిశీలించిన్న కలెక్టర్ స్నేహా శబరీష్

**- హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్**
**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**- కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



హనుమకొండ జిల్లాలో ఆత్మకూర్ గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ లతో కలిసి హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని లబ్ధి దారుల ఇంటి మీద ఏర్పాటు చేసిన సోలార్ పానెల్స్ ను పరిశీలించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి పాల్గొన్నారు.అనంతరం ఆత్మకూరు గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన కుటుంబాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు,తెలంగాణలోని నమూనా సౌర గ్రామం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి మరియు నెట్-జీరో దిశగా మార్చడానికి రూపొందించిన ఒక వినూత్న కార్యక్రమం. తెలంగాణ ప్రభుత్వం గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి దీని పరిధిని మరియు నిధులను మంజూరు చేసింది. గ్రామాలను సౌరశక్తి ద్వారా స్వయం సమృద్ధి గల శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని నమూనా సౌర గ్రామం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి మరియు నెట్-జీరో దిశగా మార్చడానికి రూపొందించిన ఒక వినూత్న కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లాలోని ఆత్మకూర్ గ్రామం నమూనా సౌర గ్రామంగా ఎంపికైంది.ఈ ప్రాజెక్టును టీజీరెడ్కో (తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ) ద్వారా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ విలేజ్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భాగంగా ఆత్మకూర్ ఎంపికైందని అన్నారు. ఈ గ్రామంలో 1,825 నివాస విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. మొదటి విడతలో 1171 గృహజ్యోతి సర్వీసులకు ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ యూనిట్ ల ఏర్పాటు మరియు 468 వ్యవసాయ పంప్‌సెట్‌లకు 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్లను అమరుస్తారని తెలిపారు. దీనికి అయ్యే సుమారు ?48.35 కోట్ల వ్యయాన్ని (ఎంఎన్ఆర్ఇ సబ్సిడీ పోను) రాష్ట్ర ప్రభుత్వమే భరించి, ఉచితంగా ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ఈ గ్రామంలోని గృహాలు,ప్రభుత్వ భవనాలు మరియు వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఛార్జీల భారం తగ్గడమే కాకుండా, మిగులు విద్యుత్తును అమ్మి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల కే డబ్ల్యూ సామర్థ్యం గల సోలార్ యూనిట్‌ను అందించి గృహ అవసరాలకు మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను నెట్ మీటర్ల ద్వారా తిరిగి గ్రిడ్‌కు పంపుతారు, దీని ద్వారా నివాస వినియోగదారులు అదనపు ఆదాయాన్ని పొందుతారని తెలిపారు. గ్రామంలోని 468 వ్యవసాయ పంపు సెట్లకు కూడా సౌర విద్యుత్ సౌకర్యం కల్పిస్తారని, ప్రతి పంపు సెట్‌కు 7.5 కిలోవాట్ల కే డబ్ల్యూ సోలార్ యూనిట్‌ను అమర్చుతారు. వ్యవసాయ అవసరాలకు మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను నెట్ మీటర్ల ద్వారా గ్రిడ్‌కు పంపడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. నివాస గృహాలకు మరియు వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ యూనిట్లను పూర్తిగా ఉచితంగా అందిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**వేడుకలు నిర్వహించిన శివాజీ ఉత్సవ సమితి**
**కమిటీ ఛైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్**



హైందవ సామ్రాజ్య స్థాపకుడు, మహావీరుడు మహారాజ్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఆత్మకూరులో చత్రపతి శివాజీ ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన సంకల్పం, న్యాయపరిపాలన, ప్రజల పట్ల చూపిన మమకారం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సామాజిక సమగ్రత, సాహసస్ఫూర్తి, ధర్మరక్షణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

# హుజురాబాద్‌లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో పూలమాలలు సమర్పణ**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని శివాజీ కాలనీలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు.మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, మొగల్ సామ్రాజ్యాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న వీరుడైన శివాజీ మహారాజ్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సంధ్యల వెంకన్న, రంగాపూర్ వార్డు సభ్యుడు గుడ్ల బాబ్జి, గుడ్ల శ్యామలరావు, గుండారపు చంద్రశేఖర్, వన్నాల నేతాజీ, వన్నాల భీష్మాజి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఏసుక్రీస్తు రక్షణ సువార్త మహాసభలు




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండలంలోని బొడగమ్మ( బోరేగావ్) గ్రామంలో క్రైస్తవ సహోదరులు నిర్వహించు ఏసుక్రీస్తు రక్షణ మహాసభలు ఫిబ్రవరి 18 19 20 బుధవారం గురువారం శుక్రవారం ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి సువార్త మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సువార్త మహాసభలకు ప్రతి ఒక్కరు వచ్చి ఏసుక్రీస్తు యొక్క మహోన్నతమైన ఆశీర్వాదాలు పొందగలరని మా యొక్క మనవి.ప్రేమతో ఆహ్వానించువారు సంఘ కాపరి కె ప్రశాంత్ (9618171506) పెద్దలు విశ్వాసులు మహాసభలకు ప్రతి ఒక్కరు పాల్గొని తమ తమ కుటుంబాలను కట్టుకోగలరని ఏసుక్రీస్తు మా సభలను విజయవంతం చేయాలని కే ప్రశాంత్ తెలిపారు.

# ఆర్మూర్ బార్ అసోసియేషన్ నందు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు




ఆర్మూర్ బార్ అసోసియేషన్ నందు హిందూ పద్ పాదషాహి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ హాల్ నందు చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్, సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్దుల గంగారం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు తపస్ నేత బుర్ర నాగరాజు అభినందనలు



ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి మేయర్‌గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు బుర్ర నాగరాజు అభినందించారు.
ఈ సందర్భంగా బుర్ర నాగరాజు మాట్లాడుతూ నగర అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.నగర సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకొని కరీంనగర్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# నాచినపెల్లిలో నీటి కష్టాలు.. పట్టించుకోని పాలకులు



దుగ్గొండి మండలంలోని నాచినపెల్లి గ్రామం ఇందిర కాలనీలో గత వారం రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.ఇక్కడి నల్లా పైపులైన్ మోటార్ పాడవడమే దీనికి ప్రధాన కారణం.వారానికి పైగా నీటి సరఫరా లేక తాగునీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ పెండ్యాల రాజు,కార్యదర్శి కళ్యాణిల కు మొరపెట్టుకున్నా, వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేవలం నీటి సమస్యే కాకుండా,బోర్ ప్రాంతాల్లో కనీస పరిశుభ్రత కూడా కరువైందని వారు ఆరోపిస్తున్నారు.తాగునీరు లేక అల్లాడుతున్న తమ గోడును ఆలకించి,ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.యుద్ధప్రతిపాదికన మోటార్‌కు మరమ్మతులు చేయించి,నీటి సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేకాట స్థావరం పై వి యం బంజర్ పోలీసుల దాడి




ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లి శివారు కుక్కలగుట్ట సమీపంలోని అటవీ ప్రాంతం లో పేకాట స్థావరం పై వి ఎం బంజర్ పోలీసుల దాడి 5 బైకులు 18,700 రూపాయల నగదు స్వాధీనం చేసుకొన్నారు పరారిలో కిష్టారం కు చెందిన ఇద్దరు ఆర్గనైజర్లు వెంకటేశ్వర రావు హనుమంతు తో పాటు మరో 12 మంది పేకాటరాయుళ్లు

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149